## నందికొండను సందర్శించిన పాట్నా, ఒడిశా హైకోర్టు న్యాయమూర్తులు

నందికొండ, అక్టోబర్ 24 : నాగార్జునసాగర్‌ను మంగళవారం పాట్నా, ఒడిశా హైకోర్టు న్యాయమూర్తులు అంజనీ కుమార్ శరణ్, గౌరీ శంకర్ సత్పతి కుటుంబ సమేతంగా సందర్శించారు. హిల్‌కాలనీలోని విజయవిహార్ అతిథి గృహానికి చేరుకున్న న్యాయమూర్తులకు నిడమనూరు కోర్టు నాజర్ అంజయ్య, డీటీ శరత్‌చంద్ర స్వాగతం పలికారు. అనంతరం వారు నాగార్జునసాగర్ ప్రధాన డ్యాం, బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధుడి పాదాలకు పుష్పాంజలి ఘటించారు. వీరి వెంట టూరిజం గైడ్ సత్యనారాయణ, స్థానిక ఎస్‌ఐ సంపత్‌గౌడ్, ఆర్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.



బుద్ధవనంలో పాట్నా హైకోర్టు న్యాయమూర్తి అంజనీ కుమార్ శరణ్

## మిర్యాలగూడలో పోలీసుల కవాతు

మిర్యాలగూడ, అక్టోబర్ 24 : పట్టణంలోని రాంనగర్, షాబునగర్, గాంధీనగర్, కలాల్‌వాడ వార్డుల పరిధిలో మంగళవారం పోలీస్ ప్రత్యేక బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటగిరి మాట్లాడుతూ త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఓటర్లు భయాందోళన చెందకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సీఐలు నరసింహారావు, రాఘవేందర్, సత్యనారాయణ, ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**PLOT FOR SALE**

★ Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**కావలెను**

★ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్ : 7995675525
NTW-315286

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**INDUSIND BANK**
**COMMERCIAL VEHICLE FOR SALE**
1)MAHINDRA ALFA PLUS BSVI-2022 TS05UE 9293
2) APE XTRA LDX+PU DIESEL BSVI 2022 .TS29TB2427
Cell No.7337351819
D.No.797, 1ST FLOOR
Bharath Reddy Complex,
Main Road, Kodada,
Suryapet (Dist.) 508206

**CHANGE OF NAME**

★ I, MOHAMMED ILYAS MOHIUDDIN (Old Name), R/o. 18-1370, Ashok Nagar, Miryalaguda Town, Nalgonda Dist., TS. Changed My Name as MOHAMMAD ILYAS MOHIUDDIN (New Name), S/o. Mohammad Ghousuddin.
NT-320759

★ I, MOHAMMED GHOUSUDDIN (Old Name), R/o. 18-1370, Ashok Nagar, Miryalaguda Town, Nalgonda Dist., TS. Changed My Name as MOHAMMAD GHOUSUDDIN (New Name), S/o. Mohammad Ibraheem.
NT-320759

★ I, MOHAMMAD ABDUL KHADEER (Old Name), R/o. H.No. 18-1020, Santosh Nagar, Miryalaguda Town, Nalgonda Dist., TS. Changed My Name as MOHAMMED ABDUL KHADEER (New Name), S/o. Mohammed Abdul Sattar.
NT-320759

★ I, ASIFUNNISA BEGUM (Old Name), R/o. 18-1020, Santosh Nagar, Miryalaguda Town, Nalgonda Dist., TS. Changed My Name as MOHAMMED ASIFUNNISA BEGUM (New Name), W/o. Mohammed Abdul Khadeer.
NT-320759

★ I, TARANNUM (Old Name), R/o. 8-2-106/2, Darushafa Cly., Nalgonda town Dist., TS have Changed My Name as ASHWIDA TARANNUM (New Name), W/o. Mohammed Sayeeduddin.
NT-320759

# నెరవేరిన సాగునీటి కల

- డీ 8, 9 కాల్వలకు నీటిని అందించేందుకు పూల్యతండా వద్ద లిఫ్టు ఏర్పాటు
- రూ. 2.89 కోట్లతో ఏడాదిలోపే పనులు పూర్తి
- ఇటీవలే ట్రయల్‌రన్ సక్సెస్
- 8 గ్రామ పంచాయతీల్లో 7 వేల ఎకరాలకు అందనున్న సాగునీరు

హాలియా, అక్టోబర్ 24 : నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజల సాగునీటి కల నెరవేరుతున్నది. పెద్దవూర మండలం పూల్యతండా వద్ద లిఫ్ట్‌ను ఏర్పాటు చేసి డీ 8,9 కాల్వల పరిధిలో ఉన్న 7వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ లిఫ్టు నిర్మాణం కోసం గతేడాది రూ. 2.89 కోట్లు విడుదల చేశారు. ఏడాది కాలంలోనే లిఫ్టు నిర్మాణం పూర్తి చేయడంతో ఈ నెల 12న అధికారులు ట్రయల్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. దాంతో పెద్దవూర, తిరుమలగిరి సాగర్ మండలాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పూల్యతండా లిఫ్టు ట్రయల్‌రన్ సందర్భంగా డీ 8,9 కెనాల్స్‌లోకి వస్తున్న నీరు

### 8 గ్రామాలు.. 7వేల ఎకరాలకు సాగునీరు

ఏఎమ్మార్పీ ద్వారా పెద్దవూర, తిరుమలగిరి సాగర్ మండలాల్లోని పుల్యగూడెం, కుంకుడు చెట్టు, బోనూతల, రంగుండ్ల, పాశంవారిగూడెం, తూటిపేట, గాత్‌తండా, ఎల్లాపురం గ్రామాల్లోని 7 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు ఉమ్మడి రాష్ట్రంలో డీ 8, 9 కాల్వల నిర్మాణం చేపట్టారు. కానీ కాల్వల నిర్మాణంలో డీజైన్ లోపం కారణంగా కాల్వ చివరి భూములకు సాగునీరు అందడం లేదు. దాంతో కాల్వ చివరి భూములల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2021లో జరిగిన నగార్జునసాగర్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచార సమయంలో ఆ ప్రాంత రైతులు విషయాన్ని బీఆర్‌ఎస్ నాయకులకు తెలిపారు. పెద్దవూర మండలం పూల్వతండా వద్ద ఏఎమ్మార్పీ లోలెవల్ కెనాల్‌లో లిఫ్టు ఏర్పాటు చేస్తే డీ 8,9 కాల్వల పరిధిలోని 7 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందనే విషయాన్ని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వానికి తెలిపారు. దానికి సమ్మతి తెలుపుతూ అప్పట్లో రైతులకు హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పూల్యతండా వద్ద లిఫ్టు నిర్మాణానికి రూ. 2.89 కోట్లను మంజూరు చేసింది. పనులను అధికారులు నిత్యం పర్యవేక్షించడంతో ఏడాది కాలంలోనే పనులు పూర్తయ్యాయి. ఇటీవల అధికారులు లిఫ్టుకు ట్రయల్‌రన్ కూడా విజయవంతంగా నిర్వహించారు. లిఫ్టు మోటరు ద్వారా 90 క్యూసెక్కుల నీరు కాల్వలోకి వచ్చిపడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### ఎన్నికల కోడ్ కారణంగా ప్రారంభం వాయిదా

ఈ ఏడాది వాన కాలం ప్రారంభంలోనే డీ 8,9 కాల్వల పరిధిలోని టెలాండ్ భూములకు లిఫ్టు ద్వారా సాగునీరు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. కానీ ఈ ఏడాది వర్షభావ పరిస్థితుల కారణంగా ఎగువ నుంచి నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు రాకపోవడంతో లిఫ్టును ప్రారంభించలేక పోయారు. జలాశయానికి వరదనీరు వచ్చాక ట్రయల్‌రన్ నిర్వహించి లిఫ్టును ప్రారంభించాలని నిర్ణయించారు. అయితే సాగర్ ఎడమ కాల్వ పరిధిలో సాగు చేసిన పొలాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసింది. దాంతో అధికారులు సైతం పెద్దవూర మండలం పూల్యతండా వద్ద డీ 8,9 కాల్వలపై ఏర్పాటు చేసిన లిఫ్టుకు ట్రయల్‌రన్ నిర్వహించారు, ట్రయల్ రన్ విజయవంతమైంది. ఇంతలో కేంద్ర ఎన్నికల సంఘం 2023 శాసనసభ ఎన్నిలకు షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ కారణంగా లిఫ్టు ప్రారంభోత్సవం వాయిదా పడింది. ఎన్నికల అనంతరం లిఫ్టును ప్రారంభించనున్నారు.

### సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం



మాకు 10 కిలోమీటర్ల దూరంలోనే నాగార్జునసాగర్ ఉన్నా మా పొలాలకు ఇంతకాలం నీళ్లు రాలేదు. విషయాన్ని గత పాలకులకు చెప్పినా పట్టించుకోలేదు. సాగర్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నోముల భగత్ ఎన్నికైన తర్వాత ప్రభుత్వంతో మాట్లాడి లిఫ్టు ఏర్పాటు చేయించారు. డీ 8,9 కాల్వలకు సాగునీరు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో పాటు ఏడాది కాలంలోనే దాని నిర్మాణం పూర్తి చేయించారు. మాకు సాగునీరందిస్తున్న సీఎం కేసీఆర్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటాం.

*–రమావత్ రాజేశ్ నాయక్, రైతు, కుంకుడుచెట్టుతండా, తిరుమలగిరి సాగర్ మండలం*

### లిఫ్టు నిర్మాణంతో మా కష్టాలు తీరుతాయి



డీ 8,9 కాల్వల ద్వారా మా పొలాలకు నీరు రాక పోవడంతో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. విషయాన్ని ఎమ్మెల్యే నోముల భగత్ దృష్టికి తీసుకెళ్లగానే ఆయన ప్రభుత్వానికి నివేదించి లిఫ్టు మంజూరు చేయించారు. లిఫ్టు నిర్మాణం పూర్తి చేయడంతో పాటు ఇటీవల అధికారులు ట్రయల్ రన్ కోసం 8,9 కాల్వలకు నీటిని విడుదల చేశారు. ఆ నీళ్లను చూడగానే ఎంతో సంతోషంగా అనిపించింది. ఈ లిఫ్టు ద్వారా డీ 8,9 కాల్వల పరిధిలో ఉన్న 7 వేల ఎకరాలకు సాగునీరు అందనుండడం శుభ పరిణామం. మాకు మేలు చేసిన బీఆర్‌ఎస్ పార్టీని, సీఎం కేసీఆర్‌ను ఎప్పటికీ మర్చిపోలేం.

*–ఆంగోతు రమేశ్, తూటిపేట తండా, తిరుమలగిరి సాగర్ మండలం*

## మునుగోడును సీపీఐకి కేటాయించాలి

- లేదంటే స్నేహపూర్వక పోటీకి సై
- ఏకగ్రీవ తీర్మానం చేసిన సీపీఐ జిల్లా కౌన్సిల్

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 23 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గాన్ని సీపీఐకే కేటాయించాలని, లేదంటే కాంగ్రెస్‌తో స్నేహపూర్వక పోటీకి సిద్ధమని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఈ మేరకు సీపీఐ నల్లగొండ జిల్లా కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. సీపీఐ నల్లగొండ జిల్లా కార్యాలయంలో మంగళవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ముఖ్య అతిథిగా ఆ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. ఇందులో ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు, పరిణామాలపై చరించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా బలమైన పార్టీ క్యాడర్, గతంలో నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన సీపీఐకి మునుగోడును కేటాయించాలని జిల్లా కౌన్సిల్ సభ్యులు కోరారు.





మాట్లాడుతున్న జాతీయ కౌన్సిల్ సభ్యుడు వెంకట్‌రెడ్డి

లేకుంటే తమకు స్నేహపూర్వక పోటీకి అనుమతించాలని కోరుతూ రాష్ట్ర, జాతీయ కౌన్సిళ్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపాలని నిర్ణయించారు. జిల్లా కౌన్సిల్ సభ్యుల్లో మెజార్టీ సభ్యులు జిల్లాలో బలమైన ఉద్యమ చరిత్ర ఉన్న మునుగోడు స్థానాన్ని సీపీఐకి కేటాయించాలని డిమాండ్ చేశారు. 2018లో చివరి క్షణంలో సీపీఐకి కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ సీటు తీసుకున్నదని గుర్తు చేశారు. మళ్లీ పొత్తుల పేరుతో మరోసారి మునుగోడులో సీపీఐకి తీవ్ర అన్యాయం చేయడం తగదన్నారు. గతంలో కాంగ్రెస్‌కు ఇచ్చారు.. కాబట్టి ఈసారి సీపీఐకి సీటు కేటాయించాలన్నారు. లేదంటే స్నేహపూర్వక పోటీకి సిద్ధమని జిల్లా నేతలు స్పష్టం చేశారు.

అనంతరం పల్లా వెంకట్‌రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను వివరించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శులు దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్‌కుమార్, ఇతర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల ఆర్డర్‌కాపీల అందజేత

గరిడేపల్లి, అక్టోబర్ 24 : త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పీఓ, ఏపీఓగా విధులు నిర్వహించే గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు, మఠంపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు సోమవారం ఎంఈఓ ఛత్రునాయక్ ఆర్డర్ కాపీలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డర్ కాపీని తీసుకున్న వారు ఈ నెల 25న ఉదయం 10 గంటల వరకు సీఆర్పీలకు ఎక్‌నాలెడ్జ్‌మెంట్ అందించాలని సూచించారు.